10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం 1 అక్టోబర్ 2024 పేజీలు 8




# పిహెచ్‌సి నిర్మాణ పనులు.. పరిశీలించిన డిఎంహెచ్ఓ..

- అల్వాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు..
- మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ టి.రఘునాథ్ స్వామి అధికారులతో పరిశీలించారు..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 30:** మేడ్చల్ జిల్లా అల్వాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) నిర్మాణ పనులను సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి పరిశీలించారు.. ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వేణు గోపాల్, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శోభ, అల్వాల్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యాకేందర్ రెడ్డి ఉన్నారు.. నిర్మాణ పనుల పురోగతి, ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడడం, పురోగతిలో ఉన్న పనులను క్షుణ్ణంగా సమీక్షించారు.. నాణ్యత ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండటంపై ప్రాముఖ్యత ఇవ్వాలని తెలిపారు.. ప్రాజెక్ట్ ట్రాక్‌లో ఉందని నిర్ధారించడానికి, తదుపరి శ్రద్ధ అవసరమయ్యే ఏవైనా సవాళ్లను గుర్తించడానికి ఇంజనీరింగ్, వైద్య బృందాలతో చర్చలు జరిపారు..

# అక్రమ షెడ్లు కూల్చివేత..

- దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్‌లో రెండు అక్రమ షెడ్లు డిమాలిషన్..
- పట్టణ ప్రణాళిక అధికారిని సంజున ఆదేశాలతో కూల్చివేసిన టౌన్‌ప్లానింగ్ సిబ్బంది..
- బౌరంపేట్ సారెగూడెం దారిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు..



బౌరంపేట్‌లో అక్రమ షెడ్లు కూల్చివేత..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 30:** అనుమతులు లేని రెండు అక్రమ షెడ్లను దుండిగల్ మున్సిపల్ అధికారులు సోమవారం కూల్చివేశారు.. దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ నుండి సారెగూడెం వెళ్ళే దారిలో అధికారులు హెచ్చరించినా లెక్కచేయకుండా..! గత కొంత కాలంగా నిర్మిస్తున్న అక్రమ షెడ్లని కమిషనర్ సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారిని సంజునా ఆదేశాలతో సిబ్బంది సోమవారం కూల్చివేశారు.. త్వరలో మరికొన్ని అక్రమ షెడ్లు బౌరంపేట్ డిపిఎస్ స్కూల్ సమీపంలో ఒకటి, దుండిగల్ విలేజ్‌లో ఓ భారీ షెడ్డు నిర్మాణాన్ని కూల్చి వేస్తామని అధికారులు తెలిపారు.. అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, టిపిఎస్ సంజునా హెచ్చరించారు..



# హైదరాబాద్ ఒకప్పుడు లేక్ సిటీగా పేరొందినది..

## హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఐఏఎస్..



**పెన్ పవర్ డెస్క్,సెప్టెంబర్ 30:** ప్రకృతి వనరులు కాపాడడటమే హైడ్రా లక్ష్యమని కమిషనర్ ఏవి రంగనాథ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.. హైదరాబాద్ నగరం ఒకప్పడు 1968లో "లేక్ సిటీగా" పేరుండేదని.. గొలుసుకట్టు చెరువులు సాగు, తాగు నీరందించేవి నగరంలోని చెరువులను పునరుద్ధరించడం, వరద నీరు ఆయా చెరువుల్లోకి ఎక్కడికక్కడ చేరేలా చూడడం "హైడ్రా" ఆపరేషన్‌లో భాగమని అన్నారు.. నగరంలోని వరదనీటి కాలువలు, నాలాలు ఆక్రమణలు లేకుండా నీరు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టడమే హైడ్రా లక్ష్యమని కమిషనర్ రంగనాథ్ " X " లో పేర్కొన్నారు..

రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్, స్టేట్ రిమోట్ సెన్సింగ్ విభాగాలతో అధ్యయనం చేయించి.. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల నిర్ధారఇంచనున్నట్లు 'హైడ్రా' కమిషనర్ ఏవి రంగనాథ్ తెలిపారు..



# రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి..

జిల్లాలు, గ్రామీణ విలేఖరుల ఇళ్ళ స్థలాల కేటాయింపులో స్పష్టతపై..!

- టియుడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్..
- కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు సుధీర్ మంకాల అధ్యక్షతన ఈ సమావేశం..
- సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు..
- సూరారంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం..

-2 లో

